మేడారం వెళ్తున్నారా..

ఇవి తప్పక చూడండి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమైంది. మేడారం మహా జాతరకు సంబంధించి ఇప్పటికే పలువురు ముందస్తు మొక్కులు సమర్పిస్తుండగా..బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు మహాజాతర అంత గరంగ వైభవంగా జరగనుంది. జాతరలో పాల్గొనే వారు తప్పకుండా చూడదగ్గ ప్రదేశాలు హైదరాబాద్-మేడారం మార్గంలో ఎన్నో ఉన్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం నుంచి 24 వరకు ఈ మహాజాతర జరగనుండగా..ఇప్పటి నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మేడారం మార్గంలో ఉన్న హిస్టారికల్, టూరిస్ట్ ప్లేసులు, ప్రముఖ దేవస్థానాలు స్వాగతం పలుకుతున్నాయి. దీంతో పర్యాటకానికీ సరికొత్త జోష్ వచ్చింది.

కాకతీయ కళావైభవానికి ప్రతీక వేయి స్తంభాల గుడి.. వరంగల్ మీదుగా మేడారం వెళ్లే భక్తులకు హనుమకొండ సిటీలో చారిత్రక ప్రదేశాలు తారసపడతాయి. హైదరాబాద్ నుండి వెళ్లే ప్రయాణికులు హనుమకొండలో ఎంటర్ అయిన తర్వాత ములుగు రోడ్డు వైపు వెళ్లే మార్గంలోనే వేయి స్తంభాల గుడి ఉంది. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. వేయి స్తంభాలతో నిర్మించిన ఇక్కడి శిల్పకళా నైపుణ్యం అందరినీ అబ్బుర పరుస్తుంటుంది. హనుమకొండ బస్టాండ్ నుంచి 2.3 కిలోమీటర్ల దూరంలోనే మెయిన్ రోడ్డుకు కుడి వైపు ఉండే ఈ ఆలయంలోకి వెళ్తే నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తుంటాడు. ఇక్కడ ఆంజనేయస్వామి, నాగ ప్రతిమలు కూడా ఉంటాయి. ముఖ్యంగా కాకతీయ రాజులు రహస్య సైనిక కార్యకలాపాలు సాగించడానికి ఇక్కడి నుంచి ఓరుగల్లు కోటతోపాటు ఇతర ప్రదేశాలకు వెళ్లేందుకు ఉపయోగించిన రహస్య సొరంగ మార్గం కూడా ఉంటుంది. భద్రతా కారణాల వల్ల ఈ సొరంగ ద్వార మార్గాన్ని అధికారులు మూసివేశారు. ఆలయానికి ఈశాన్యంలో కోనేరు, ఎదురుగా నల్లరాతి శిలతో చెక్కిన నందీశ్వరుడు, అద్భుత కళా నైపుణ్యానికి సాక్షంగా నిలిచే కల్యాణ మండపం ఉంటాయి. మొత్తంగా ఆలయ ఆవరణలో అడుగు పెడితే కాకతీయుల కాలంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుందని అందరూ అంటుంటారు.

చాళుక్యుల నిర్మాణం..ఐలోని మల్లన్న ఆలయం.. వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు వెళ్లే మార్గంలో ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం ఉంది. వరంగల్‌కు ఎంటర్ అయ్యే మామూనూరు నుంచి 5కి.మీ లోపలికి వెళ్లే చాళుక్యుల నిర్మాణ వైభవం ఉట్టిపడే ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం కనిపిస్తుంది. సువిశాల రాతి ప్రాంగణంలో అష్టభుజాకృతిలో 108 స్తంభాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ గర్భాలయం చుట్టూ అంతర్గత ప్రదక్షిణా మార్గం చాళుక్యుల కళానైపుణ్యానికి అద్దం పడుతుంది. ఇటువంటి నిర్మాణం చాళుక్యుల కాలానికి చెందిన వరంగల్ భద్రకాళి దేవాలయంలో కూడా కనిపిస్తుంది. ఈ ఆలయానికి చుట్టూరా కళాతోరణాలున్నాయి.

చరిత్రకు అద్దంపట్టే ఓరుగల్లు కోట.. వరంగల్ నగరంలో ప్రముఖంగా చెప్పుకోదగిన చారిత్రక ప్రదేశం ఓరుగల్లు కోట. కాకతీయ రాజులు 13వ శతాబ్దంలో తమ రాజధానిని హనుమకొండ నుంచి వరంగల్‌కు మార్చిన సమయంలో ఈ కోటను నిర్మించారు. కాకతీయ చక్రవర్తి గణపతి దేవుడు ఈ కోట నిర్మాణాన్ని ప్రారంభించగా ఆయన కుమార్తె రాణి రుద్రమదేవి పూర్తి చేపినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. ఇక్కడ స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఉండగా..కాకతీయులు ఇక్కడ పూజలు చేసేవారని ప్రతీతి. ఈ కోటలో అడుగుపెట్టగానే కాకతీయ కళా సంపద అందరినీ అబ్బురపరుస్తుంది. ఈ ప్రాంతమంతా కాకతీయుల చారిత్రక కట్టడాలు, అద్భుత శిల్పకళా నైపుణ్యానికి అద్దం పడతాయి. ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయి. ఇక్కడి మట్టి కోట, రాతికోటలు కొంత మేర శిథిలం కాగా..ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి. ఈ కోటలపై వుండే బురుజుల్లో ఒకప్పుడు సైనికులు సేద తీరేవారు. శత్రుసేనలు కోటలోపలికి ఎంటర్ కాకుండా సైన్యం నిత్యం ఇక్కడి రాత్రి, మట్టి కోట నుంచి నిఘా పెట్టేవారు. వీటితో పాటు కోటలోకి కాకతీయ కళాతోరణాలు, శృంగారపు బావి,ఖుష్ మహాల్, ప్రధాన ద్వారాలు, ఖిలా వరంగల్ పార్కు టూరిస్టులను అమితంగా ఆకట్టుకుంటాయి.

వరల్డ్ హెరిటేజ్ సైట్

రామప్ప గుడి.. వరంగల్ నుంచి మేడారం వెళ్లే మార్గంలో మరో చారిత్రక ఆలయం ఉంది. వరంగల్ నుండి మేడారం 100 కిలోమీటర్ల వరకు ఉంటుంది. కాగా వరంగల్ నుంచి మేడారం వెళ్లే మార్గంలో ములుగు, జంగాలపల్లి క్రాస్ మీదుగా 60 కిలోమీటర్లు వెళ్లే పాలంపేటకు, అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తే రామప్ప చేరుకోవచ్చు .కాగా హెరిటేజ్ సైట్‌లో స్థానం సంపాదించుకున్న రామప్పలో కాకతీయుల కళా నైపుణ్యం ఉట్టిపడుతుంది. నీటిలో తేలియాడే ఇటుకలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. కాకతీయ రాజు గణపతి దేవుడు ఈ ఆలయంలో వేయించిన శిలాశాసనం ప్రకారం ఈ గుడిని రేచర్ల రుద్రయ్య నిర్మించారు. ఈ శివాలయాన్ని దైవంపేరుతో కాకుండా ఆలయ ప్రధాన శిల్పి 'రామప్ప' పేరుతో పిలుస్తుండటం విశేషం.

కేరళను తలపించే లక్నవరం చెరువు.. మేడారం వెళ్లే మార్గంలో ములుగు జిల్లాలో ఉన్న లక్నవరం సరస్సు వరంగల్ సిటీ నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ములుగు గోవిందరావు పేట మండలంలోని బుస్సాపూర్ మీదుగా లక్నవరం చేరుకోవచ్చు కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఈ చెరువును తవ్వించినట్లు చరిత్ర చెబుతోంది. చుట్టూ గుట్టల నడుమ ఉండే ఈ చెరువు ద్వీపాన్ని తలపిస్తుంది. ఇక్కడ రెండు వైపులా ఏర్పాటు చేసిన వేలాడే వంతెనలు కేరళ వాతావరణాన్ని తలపిస్తాయి. చుట్టూ కొండలు, చెట్లు, వంతెల కింద నీళ్లు ఉంటాయి. కోనసీమ, అరకు, కేరళ అనుభూతిని కలిగిస్తాయి. అంతేగా కుండా సరస్సులో బోటు షికారు, స్పీడ్ బోట్‌తో పాటు సైక్లింగ్ బోటుతో పర్యాటకులు ఎంజాయ్ చేసే అవకాశం కూడా ఉంది.

రెండో యాదాద్రి..నృసింహస్వామి దేవస్థానం.. తెలంగాణ రెండో యాదాద్రిగా పిలుచుకునే లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ములుగు జిల్లాలోనే ఉంది. ములుగు జిల్లా బూర్గంపాటు, ఏటూరునాగారం దారిలో మంగపేట మండలం మల్లూరు నుంచి కొండపైకి దాదాపు 4కి.మీ వరకు వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ మల్లూరు గుట్టలపైన శ్రీహేమాచల లక్ష్మీనరసింహస్వామి వెళిశారు. మరో విశేషమేంటంటే ఇక్కడ గుట్టపై నుంచి చింతామణి అనే జలధార.. కాలంతో సంబంధం లేకుండా నిత్యం ప్రవహిస్తూనే ఉంటుంది. గుట్టపై నుంచి జాలువారే ఈ నీళ్లు సర్వ రోగ నివారిణిగా ఉపయోగపడతాయని భక్తుల విశ్వాసం.

కాళేశ్వర త్రివేణి సంగమం.. మేడారం దర్శనం అనంతరం తిరుగు

మిగతా సిటీ 3వ పేజీలో

ఓరుగల్లు ఇంద్రకీలాద్రి..భద్రకాళి దేవస్థానం..

ఓరుగల్లు భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ ఇంద్రకీలాద్రిగా కూడా అభివర్ణిస్తుంటారు. దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఈ ఆలయం హనుమకొండ-వరంగల్ నగరాల మధ్యలో ఉంటుంది. ఆలయ గొడలపై ఉన్న శాసనాల ప్రకారం ఆంధ్రదేశంలోని వేంగి ప్రాంతంపై సాధించిన విజయానికి గుర్తుగా చాళుక్య రాజ్యవంశానికి చెందిన పులకేసి రాజు క్రీ.శ.625లో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత కాలంలో కాకతీయులు భద్రకాళి అమ్మవారిని తమ కులదేవతగా కొలిచారు.ఈ ఆలయానికి దక్షిణ భాగంలో ఒక గుహ ఉంటుంది. అందులో ఎందరో మహర్షులు తపస్సు చేసేవారని చరిత్రకారులు చెబుతుంటారు. భద్రకాళి గుడిని అనుకునే పెద్ద చెరువు కూడా ఉంటుంది. ఆలయానికి అవతలి వైపు ఉన్న చెరువు కట్టను భద్రకాళి బండ్‌గా అభివృద్ధి చేశారు.

హైదరాబాద్ వార్త



నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు

జిహెచ్ఎంసి బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

శానిటేషన్, అడ్వర్టైజ్మెంట్‌పై హౌజ్ కమిటీ ఏర్పాటు

45మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మాణం

ప్రాపర్టీ టాక్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్పొరేటర్ల విమర్శ

ఓయోరూమ్‌లు, టౌన్‌ప్లానింగ్ విభాగంపై ఆగ్రహం

నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకునేందుకు జిహెచ్ఎంసి సిద్ధమైంది. ఎక్కువకాలం పనిచేస్తున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి లెక్కలు తయారు చేయాలని మేయర్ ఆదేశించారు. లిస్ట్‌రెడీ అయ్యాక ప్రభుత్వానికి అందించాలని లేదా ఇతర శాఖలకు పంపాలని జిహెచ్ఎంసి యోచిస్తుంది. మరోవైపు జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న 45మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మాణం చేసింది. కార్పొరేటర్లకు, ప్రజాసమస్యలపై రెస్పాన్స్ అవ్వని ఆఫీసర్స్‌ను బదిలీ చేస్తూ తీర్మాణం చేసింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్లో జిహెచ్ఎంసి బడ్జెట్‌ను మంగళవారం మేయర్ గద్వాల విజయలక్ష్మీ ప్రవేశపెట్టారు. 2024-25 సంవత్సరానికి రూ.8,437 కోట్ల ప్రతిపాదనలతో కౌన్సిల్‌లో బడ్జెట్ సమర్పించారు. ఇందులో సాదారణ బడ్జెట్ రూ.7,937కోట్లు, గ్రేటర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం రూ.500కోట్లు కేటాయించారు. అంతకుముందు సభ ప్రారంభంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ ,ప్రాపర్టీ టాక్స్ అంశాలపై ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగించారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి బడ్జెట్ లెక్కల్లో స్పష్టత కనిపించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ విమర్శించారు. రూ.3646 కోట్లు ఆదాయం చూపిస్తున్నారు. ఇందులో అన్నిఖర్చులు కలిపి 3500కోట్లు అవుతుంది. అన్నిఖర్చులు పోగా మిగిలిన రూ.450 కోట్ల నిధులతో మాత్రమే జిహెచ్ఎంసి నడుస్తుందా? అని ప్రశ్నించారు. జిహెచ్ఎంసిలో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని, రూ.3వేల కోట్లు జిహెచ్ఎంసికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ ఉన్నా ..1100కోట్లు మాత్రమే పెట్టారన్నారు. అదనపుప ఖర్చుల కోసం ఆదాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి రూ.128కోట్లు మాత్రమే లోన్స్ రూపంలో తెచ్చే పరిస్థితి ఉందని లెక్కలు చెబుతున్నాయని మాజీద్ హుస్సేన్ ప్రస్తావించారు. రూ.6వేల కోట్ల లోన్ బకాయిలు ఉన్నాయని వాటి పరిస్థితి ఏంటీ..? అని ప్రశ్నించారు. అప్పులు, లోన్స్ చూశాక జిహెచ్ఎంసి పటిష్టంగా ఉందని ఎలా నమ్మాలి అని మాజీ హుస్సేన్ అన్నారు.

ఓయో రూమ్స్‌పై రగడ.. జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్‌లో ఓయోరూమ్స్‌పై రగడ చోటు చేసుకుంది. రెసిడెన్షియల్ పేరుతో కమర్షియల్‌గా నడిపిస్తున్నారని, ఫ్యామిలీస్ ఉన్న ప్రాంతాల్లోన్న ఓయో బిజినెస్ చేస్తున్నారని కార్పొరేటరున్ల మండిపడ్డారు. రెసిడెంట్స్ పేరుతో వ్యాపారం చేస్తుంటే జిహెచ్ఎంసి పట్టించుకోవడం లేదని విమర్శించారు. వాటినిబంధనలపై క్రాస్ చెక్ చేయాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. అలాగే జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ అక్రమాలకు అడ్డాగా మారిందని కాంగ్రెస్ కార్పొరేటర్లు వ్యాఖ్యలు చేశారు. అధికారులు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని, అధికారులు ఫోన్ చేస్తే కనీసం రెస్పాండ్ కావడం లేదని మండిప్డారు. కార్పొరేటర్లు కేవలం డబ్బుల కోసమే ఫోన్ చేయరని ప్రజా సమస్యల పరిష్షానకరం కోసం తాము ఉన్నామని చెప్పుకొచ్చారు. టౌన్‌ప్లానింగ్ లో ప్రక్షాలన చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ కార్పొరేటర్లు స్పష్టం చేశారు.

ప్రాపర్టీ టాక్స్‌పై చర్చ.. అధికారులను నిలదీసిన కార్పొరేటర్లు

జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో మంగళవారం ప్రాపర్టీ టాక్స్‌పై చర్చ జరిగింది. ఫేక్ డ్యాక్యుమెంట్స్ పెట్టి ఇష్టం ఇచ్చినట్లు పర్మిషన్ తీసుకుంటున్నారని బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. సెల్ఫ్ అసెస్మెంట్‌పై అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ప్రాపర్టీ టాక్స్‌పై ఆదాయం తగ్గుతున్నా..అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెసిడెన్సియల్‌ను కమర్షియల్‌గా మారుస్తున్నప్పటికీ టాక్స్ వసూలు చేయకపోవడంతో జిహెచ్ఎంసి ఆదాయం కోల్పోతుందని వెల్లడించారు. బిజెపి కార్పొరేటర్లు మాట్లాడుతూ టాక్స్ వసూలు చేసి ఎంతవరకు మౌలిక సదుపాయాలు అందిస్తున్నారని ప్రశ్నించారు. జనానికి కనీసం పార్కింగ్ సదుపాయం కల్పించడం లేదన్నారు. హైటెక్‌సిటీ, సరూర్‌నగర్‌లో ఒకేలాగా టాక్స్ వసూలు ఎట్లా చేస్తున్నారని నిలదీశారు. టాక్స్‌పై అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని టాక్స్ కలెక్షన్ విభాగంపై క్రెడిబులిటి లేదన్నారు. తీసుకునే పర్మిషన్ ఒక్కటి ..అక్కడ నిడిపించేది ఒకటి అంటూ బిజెపి కార్పొరేటర్లు వ్యాఖ్యానించారు.

టాక్స్‌వసూళ్లలో సమస్యలున్న మాట నిజమే : కమిషనర్ రోనాల్డ్ రోస్

ప్రాపర్టీ టాక్స్ అనేది చాలా ముఖ్యమైన అంశమని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్‌లో చర్చ అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్‌అనేది జిహెచ్ఎంసికి మేజర్ ఆదాయ మార్గమని చెప్పుకొచ్చారు. టాక్స్ వసూళ్లలో కొన్ని సమస్యలు ఉన్నాయని ..సమీక్షల్లో పరిష్కార మార్గాలను వెతుకుతున్నామన్నారు. జిహెచ్ఎంసి ఆదాయ మార్గాల వేటలో ఆయా పరిస్తితుల్లో మార్పులు చేర్పు చేర్చుతున్నారని తెలిపారు. రెసిడెంట్స్, నాన్‌రెసిడెంట్స్ పై టాక్స్‌వేరువేరు రేట్లు ఉన్నాయన్నారు. రేట్ల మార్పుపై 2017లో ఒకసారి 2019లో జీవోలు విడుదల అయ్యాయన్నారు. డిగ్నిట్ హౌసెస్‌కు డోర్ నెంబర్స్ వేసేందుకు యాక్షన్ మొదలైందన్నారు. అలాగే ఓయో రూమ్‌లపై విచరణ చేసి టాక్స్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిటీలో సెల్లార్‌లలో పాంర్కింగ్‌పై పోలీస్ -జిహెచ్ఎంసి జాయింట్ సర్వే చేస్తామని వెల్లడించారు. పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్‌లను ఇతర వాటికోసం వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని రోనాల్డ్‌రోస్ హెచ్చరించారు.

ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు బలి

నార్సింగి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : నార్సింగి సమీపంలోని ఔటర్‌రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ మద్యం మత్తులు అతి వేగంగా డ్రైవింగ్ చేయడం వలన ఓ యువకుడు బలయ్యాడు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని ఇందూనగర్ కాలనీకి చెందిన వంశీ, సాయికిరణ్, రాము, శ్రీశైలం, మదన్ కుమార్‌లు ఐ20 కారు(టిఎస్07 హెచ్‌వై 0518)పై మంగళవారం తెల్లవారు ఝామున మూడు గంటల ప్రాంతంలో ఔటర్ రింగ్ రోడ్డుపై గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వైపుకు వెళ్తున్నారు. నార్సింగి సమీపానికి రాగానే మదన్ కారును అతి వేగంగా నడుప డంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో కారులోని వంశీ సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా మరో 4.గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు మదన్‌పై కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన వంశీ

గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్ర గురుకుల అభ్యర్థులు

గురుకుల అభ్యర్థుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న 9,210 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర గురుకుల అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో రెలిన్‌క్విష్‌మెంట్ విధానం అమలుచేస్తూ మొత్త పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ గురుకుల 1:2 అభ్యర్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, తెలంగాణ అన్‌ఎంప్లాయీస్ అండ్ ప్రైవేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాదగోని సైదులుగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఏక కాలంలో భర్తీ చేయబడుతున్న గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో అవరోహణ క్రమం (పెద్ద ఉద్యోగాల తర్వాత చిన్న ఉద్యోగాల భర్తీ) పాటించకుండా రెండు మూడు ఉద్యోగాలకు సెలక్ట్ అయిన అభ్యర్థుల నుండి రీలింక్విష్‌మెంట్ తీసుకోకుండా నియామకాలు చేపట్టటం వల్ల కొన్ని ఉద్యోగాలు బ్యాక్‌లాగ్ ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 1:2 లిస్ట్‌లో సెలక్ట్ అయిన అభ్యర్థులు వారికి రావల్సిన ఉద్యోగాలు కోల్పోతారని అన్నారు. రీలింక్విష్‌మెంట్ విధానం అమలుచేస్తూ మొత్తం అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత కోసం వెంటనే జనరల్ ర్యాకింగ్ లిస్ట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నిరుద్యోగ హక్కుల వేదిక నాయకులు అశోక్, రాజ్‌కుమార్, ఆస్మా, శ్రీనివాస్, రాజు, బాల్‌రాజ్, విఠల్, వందలాది గురుకుల అభ్యర్థులు పాల్గొన్నారు.

అన్ని దారులు మేడారం వైపే

నేటి నుంచి నాలుగు రోజుల పాటు గిరిజన జాతర

జాతరకు 'మహాలక్ష్మి' రద్దీ కొనసాగితే ప్రయాణీకులకు యాతనే

హైదరాబాద్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: అన్ని దారులు వచ్చే నాలుగైదు రోజులు మేడారం జాతరకు వెళ్లే భక్తులతో నిండిపోనున్నాయి. జాతరకు భారీ సంఖ్యలో ఆర్టీసి బస్సులు వినియోగించునుండడంతో పాటు సాధారణ ప్రయాణీకులపై తీవ్రప్రభావంతో పడనుంది. ఆర్టీసి 4479 బస్సులు కేటాయించింది.అందులో నగరం నుంచి 2వేల బస్సులు కేటాయించారు. ఇప్పటికే కొన్ని బస్సులు నిర్దిష్ట ప్రాంతాలకు తరలింపు ప్రక్రియప్రారంభమైంది. రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి మేడారం ప్రత్యేక బస్సులు నడవాల్సి ఉండగా, దీంతో విడతల వారీగా బస్సులు ఆయా కేంద్రాలకు తరలిపోతున్నాయి. మేడారం జాతరకు ముందు 550 బస్సు జాతరకు వెళ్లాయి. స్పేర్ బస్సుల సహా అన్ని బస్సులను తిప్పినా ఈ రోజు రద్దీని తట్టుకోవడం ఇబ్బందిగా ఉండక తప్పదు. ఈ మంగళరం కొన్ని బస్సులు మేడారం జాతరకు వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నగరం లో ఫుట్ బోర్డులపై వెళ్లాడుతూ బస్సులో నేడు ప్రయాణించే పరిస్థితి ఏర్పడుతోంది. కాగా బుధవారం నుంచి ఆదివారం వరకు ఆర్టీసి కేటాయించిన బస్సులు జాతరకే వెళ్ళనున్నాయి. మిగతా బస్సులు వెళ్లిపోతే పరిస్థితి ఏంటమని అధికారుల్లో టెన్షన్ మొదలైంది. సాధారణ రోజుల్లోలాగే బుధవారం తర్వాత కూడా రద్దీ ఉంటే మేడారం డ్యూటీ బస్సుల్లో కొన్నింటిని తిరిగి వాపస్ పంపే యోచనలో ఉన్నారు. కానీ మేడారం ప్రయాణీకుల రద్దీ కూడా ఎక్కువగా ఉంటే పరిస్థితి ఏంటన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఇతర ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు ఆర్టీసి బస్సులతో పాటు పాఠశాల, కళా శాల బస్సుల్లాంటి ప్రైవేట్ వాహనాలు మరో 1500 వరకు ఏర్పాటు చేసింది. ఇలా 6వేల బస్సులు 5రోజుల పాటు మేడారం భక్తుల సేవలో ఉండబోతున్నాయి. ఇప్పటికే కొన్ని బస్సులు నిర్దిష్ట ప్రాంతాలకు తరలిపోవడంతో బస్సుస్టేషన్ లు కిటకిటలాడుతున్నాయి. ఇక ఒకేసారి పెద్దసంఖ్యలో బస్సులు అందుబాటులోలేకపోతే సాధారణ ప్రయాణీకుల తిప్పలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఆర్టీసి అధికా రులు మాత్రం ప్రయాణీకులు ప్రత్యామ్నాయం చూసుకోవా లని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి పథకం'లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ వసతి అందుబాటులో ఉండడంతో ఆర్టీసి బస్సులో ఇప్పటికే మహిళల సంఖ్య భారీగా పెరిగిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఈసారి రైల్వే అధికారులఉ 30 ప్రత్యేక రైళ్ళను మేడారం కోసం నడుతుపున్నారు.

ఒక రైలులో 1500 మంది ప్రయాణీకులు వస్తారు. మేడారం వరకు రైల్వే లైన్ లేనందున ఎక్కువ మంది ఖాజీపేట, వరంగల్, మహబూబాబాద్ స్టేషన్‌లలో దిగాల్సి వస్తోంది. దీంతో రైలు వచ్చే సమయానికి ఒక్కో స్టేషన్ వద్ద 30కిపైగా బస్సులను అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని ఆర్టీసి అధికారులు చెబుతున్నారు. మొత్తంమీద వచ్చే ఆదివారం వరకు ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పేలా లేవని అంటున్నారు.

- బస్టాప్‌ల వద్ద నిరీక్షిస్తున్న ప్రయాణికులు
- మేడారం జాతరకు తరలించిన 2 వేల నగర బస్సులు

మేడారం జాతరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 23 సిటీ డిపోలకు చెందిన 2 వేల బస్‌లను జాతర స్పెషల్‌కు తరలించడంతో నగరంలోని వివిధ రూట్లలో సిటీ బస్‌లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో ప్రతి రోజు 2 వేల 800 బస్‌లు సిటీలో తిరిగుతుంటాయి. అయితే వాటిలో 2 వేల బస్‌లను మేడారం జాతరకు పంపించడంతో గ్రేటర్ పరిధిలోని వివిధ రూట్లల్లో తిరిగే సిటీ బస్‌లు లేక పోవడంతో ప్రయాణికులే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సికింద్రాబాద్ నుంచి ఇఎసిఐయల్, బిల్‌సుఖ్‌నగర్, కోఠి, చార్మినార్, అఫ్జల్ గంజ్, సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం సికింద్రాబాద్ నుంచి అఫ్జల్ గంజ్, కోఠి, చార్మినార్, పటాన్ చెరువు, యాప్రాల్ బాలాజీ నగర్ వంటి అయా ప్రధాన రూట్లలో ప్రతి 5 నిమిషాలకు ఒక బస్ తిరుగుతుంటాయి. మేడారం జాతరకు సిటీ బస్‌లను పంపించడంతో సిటీలో తిరిగే ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు, కార్మికులకు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులకు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రాకపోకలకు సిటీ బస్‌లు లేక పోవడంతో గంటల తరబడి బస్టాప్‌ల వద్ద నిరీక్షిస్తున్నారు. ప్రభాతవార్త - కంటోన్మెంట్

ఉద్యోగానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

నేరెడ్‌మెట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరెడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరెడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడ ప్రాంతానికి చెందిన కార్తిక్ (21), భార్య సుస్మితతో కలసి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 16వ తేదీనా ఉదయం ఉద్యోగానికి వెళ్ళిన కార్తిక్ సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య సుస్మిత తెలిసిన, బంధువుల ఇళ్ళలో వెతికినా ఆచూకి తెలియకపోవడంతో నేరెడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

బోర్ నీటిపై పన్నులు విధించకూడదు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బోర్ నీటికి పన్ను విధించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త మంగళవారం సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు బోర్ నీటికి మీటర్లు పెట్టి పన్నులు వసూల్ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కరసేవలకు శివాజీ పురస్కారాలు



కరసేవకులకు ఛత్రపతి శివాజీ పురస్కారాలు ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:భాగ్యనగర్ ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నాడు అయోధ్య కరసేవలో పాల్గొన్న వారికి మంగళవారం నాడిక్కడ శివాజీ సేవా పురస్కారాల మహోత్సవం జరిగింది. కరసేవకుడు, రామభక్తుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చింతల పుష్పలత దంపతులను శివాజీ ఫౌండేషన్ ప్రతినిధులు టి.కృష్ణమూర్తి, కొలను శంకర్‌రెడ్డి లు శాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అంద జేశారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ 1989 నుంచి జరిగిన రామజన్మభూమికి సంబంధించిన అన్ని ఉద్యమాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. వేలాది మంది కరసేవకుల త్యాగాలు, లక్షలాది మంది రామభక్తుల పోరాటం తరువాత అయిదు శతాబ్దాల కల ప్రధాని నరేం ద్రమోదీ వల్ల రామమందిరం నిర్మాణం సాకారం అయ్యిందన్నారు. రామమందిరం నిర్మాణంలో కరసేవకుల్లో తాను కూడా ఒక భాగస్వామిని కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిఎంసిగా విద్యాధర్

బేగంబజార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మహానగర పాలక సంస్థ సర్కిల్ 14 డిప్యూటి మున్సిపల్ కమీషనర్‌గా విద్యాధర్ భాధ్యతలు చేపట్టారు.ఇక్కడ డిఎంసిగా కొనసాగిన బాలయ్య స్థానంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి నుంచి వచ్చిన విద్యాధర్ గోషామహల్ నియోజకవర్గం మహానగర పాలక సంస్థ సర్కిల్ 14,డిప్యూటి కమీషనర్‌గా పదవి భాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా కొత్త ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు.గోషామహల్ నియోజకవర్గంలోని వ్యాపారులు,గృహ వినియోగదారులు కూడా మార్చి 31లోపు ప్రాపర్టీ ట్యాక్‌ను చెల్లించాలన్నారు.

బాధితురాలికి సెల్‌ఫోన్ అందజేసిన సిఐ

బేగంబజార్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న బాధితులకు పోలీసులు సెల్‌ఫోన్లు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు కథనం ప్రకారం.. స్టేషన్ పరిధిలోని ముగ్గురు బాధితులు తమ సెల్‌ఫోన్లు పొగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సెల్‌ఫోన్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుల సెల్‌ఫోన్లు కనుకొని మంగళవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు శ్రావణి, మౌనికలకు చెందిన సెల్‌ఫోన్లు ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు సమక్షంలో ఎస్ఐ నరేష్,పోలీసు సిబ్బంది అందచేశారు. తమ సెల్‌ఫోన్లు ఇప్పించినందుకు బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చార్మినార్ నూతన ఎసిపిగా ఎస్. సుదర్శన్

చార్మినార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :చార్మినార్ కొత్త ఎసిపిగా ఎస్.సుదర్శన్ నియమితులయ్యారు.ఇక్కడ ఎసిపిగా పని చేసిన రుద్ర భాస్కర్ ఇంటిలిజెన్స్‌కు బదిలీ అయ్యారు.చార్మినార్ ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.పాతబస్తీలోని కాలాఫత్తర్,కామాటిపుర, చైతన్యపురితో పాటు పలు పోలీస్ స్టేషన్లలో సుదర్శన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. సిటి సెక్యూరిటీ వింగ్‌లో ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ చార్మినార్ ఎసిపిగా బదిలీపై వచ్చారు.

దేశానికి నరేంద్రమోడీ అవసరం ఎంతైనా ఉంది

ఈటెల రాజేందర్

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఈటెల రాజేందర్

మూసాపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా వివేకానంద డిగ్రీ కాలేజీలో జరుగుతున్న కల్చరల్ ఫెస్టివల్ విద్యార్థులలో పెద్ద ఎత్తున ఆనందాన్ని కలిగించింది. వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసింది. సుమారు 30 డిగ్రీ కాలేజీల విద్యార్థులు పాల్గొన్న ఈ ఫెస్ట్‌లో ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వంలో ఉన్న పారదర్శకత దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే సత్తా ఉన్న ఏకైక నాయకుడు నరేంద్రమోడీ అని, కరోనా సమయంలో ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్ని కాపాడింది ఈ దేశంలో సైంటిస్టులని వారందరికీ మంచి ఉత్సాహాన్ని ఇచ్చి వ్యాక్సిన్ కనుగొనడంలో భాతర ప్రభుత్వం యొక్క కృషిని ప్రోత్సాహాన్ని మరువలేమని అన్నారు. ఏసీపి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఎన్‌సిసి విద్యార్థులు సమాజానికి బాగా సేవ చేస్తున్నారని పూర్తి సమయం వెచ్చించి ప్రభుత్వానికి సహకరించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కొలదాల నరేష్, డైరెక్టర్ కెవి లావణ్య, ఆర్గనైజేషన్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ బి.ఎన్.రాజేష్, సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మీరావలి, వనిత డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలిన ప్రహరీగోడకు మరమ్మత్తులు చేపట్టాలి

ఎమ్మెల్యే మురాగోపాల్

దీన్‌దయాళ్‌నగర్‌లో కూలిన ప్రహరీగోడ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్‌లోని దీన్‌దయాళ్ నగర్‌లో కూలిన ప్రహరీగోడకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే మురాగోపాల్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ప్రహరీగోడ కూలిన ప్రదేశాన్ని బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, రాష్ట్ర నాయకులు మహ్మద్ జహంగీర్‌లతో కలిసి పరిశీలించారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు అస్లామ్, ఖదీర్ మహ్మద్, జహంగీర్, గురుదీప్‌సింగ్ తదితరులున్నారు.

పుస్తకాలు చదవడం ద్వారా ఎందరో ఉద్యోగాలు పొందారు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉండడం మూలంగా అన్ని పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న ఎందరో ఉద్యోగాలు పొందారని ఆ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన స్కూల్‌లైబ్రేరి యన్ పరీక్షల ఫలితాల్లో నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో చదివిన విద్యార్థి జి.కష్యప్ 'గురుకుల స్కూల్ లైబ్రేరియన్'గా ఉద్యోగం వచ్చినందుకుగాను మంగళవారం గ్రంథాలయం ఆవరణలో ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. నగర కేంద్ర గ్రంథాలయంలో పుస్త కాలు చదవి ఉద్యోగం రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇతర విద్యార్థినీ విద్యార్థులు ఇదే విధంగా ఏకాగ్రతతో, అంకితభావంతో చదివి పోటీపరీక్షల్లో నెగ్గి ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్-1 లైబ్రేరియన్ మదన్మోహన్, గ్రేట్-2 లైబ్రేరియన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అవినాష్, వెంకటేశ్‌యాదవ్, ముతయం, మహేశ్వరి, ఉమ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వివక్షతలేని సమాజ నిర్మాణం కోసం పౌర సమాజం సన్నద్ధం కావాలి

డిబిపి అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: వివక్షతలేని సమతా ప్రపంచంను నిర్మించడానికి పౌర సమాజం సమాయత్తం కావాలని ఇంటర్‌నేషనల్ సోషల్ జస్టిస్ ఫోరం (ఐఎస్‌జెఎఫ్) చైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు నిచ్చారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడిక్కడ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం లభించక పోతే దేశాలు, సమాజం మధ్య అంతర్యుద్ధం వస్తుందని ఈ మేరకు ఐక్య రాజ్య సమితి హెచ్చరిక చేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర చైర్మన్ వి.ఎల్.రాజుఉ , పార్టీ నాయకులు బీరం సతీష్‌కుమార్, ఇటికాల గణేష్, జెఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కామర్స్ కోర్సుకు మంచి భవిష్యత్ ఉంది

వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,చిత్రంలో ప్రొ.చెన్నప్ప

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా కామర్స్ కోర్సుకు మంచి భవిష్యత్ ఉందని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఒయూ వాణిజ్య విభాగం యూజీ (బికాం) వార్షిక మేనేజ్మెంట్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం ఒ.యూలోని కామర్స్ డిపార్ట్‌మెంట్‌లో హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ కామర్స్ విధ్యలో అభివృద్ధి, బీకాం కోర్సుల ప్రాముఖ్యత పై కీలకోపన్యాసం చేశారు. అకాడమిక్ అడిట్ డైరెక్టర్ ప్రొ. బి.శ్రీనగేష్, వాణిజ్య విభాగం అధిపతి ప్రొ.డి. చెన్నప్ప మాట్లాడుతూ వాణిజ్య విద్య యొక్క ప్రస్తుత అసరాలు, ప్రాముఖ్యత గురించి చర్చించారు. ప్రొ.ఎం.గంగాధర్ కొత్తకోర్సుల ప్రవేశం,ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.శ్రీరాములు, కన్వీనర్ ప్రొ.ఇంద్రకంటి శేఖర్,ప్రొఫెసర్లు సివి.రంజని, కవితాదేవి, జి.నరేష్ రెడ్డి, ప్యాట్రిక్, డా.శ్రీనివాస్‌తో పాటు వివిద కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అమృతాలయ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్,, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్‌లో వెలసిన అమృతాలయంలో తొమ్మిదవ వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, మహాలక్ష్మి,శ్రీ బ్రమరాంభికా సమేత శ్రీ మల్లికార్జునస్వామి లకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం భక్తులకు అన్నదానకార్యక్రమం పెద్దఎత్తున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గణేష్‌నగర్ సంక్షేమ సంఘప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మంగళవారం జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్,విద్యుత్ శాఖలకు చెందిన అధికారులతో కలిసి నియోజక వర్గం పరిధి లోని మైలార్‌దేవ్‌పల్లి ,బృందావన్ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. కాలనీలలో సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ దీపాలు ఏర్పాటు విషయమై బస్తీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్,యూత్ ప్రెశిడెంట్ రఘు యాదవ్,రాము యాదవ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా 'మాదిగల జోడో యాత్ర' ప్రారంభం

వాల్ పోస్టర్లును ఆవిష్కరిస్తున్న గజ్జెల కాంతం, పిడమర్తి రవి

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 'మాదిగల జోడో యాత్ర' ఈ నెల 21వ తేదీ బుధవారం నుంచి చేపడతున్నామని తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గజ్జల కాంతం, మాదిగ జెఎసి వ్యవస్థాపక ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లును ఈ మేరకు మంగళవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల పంతం-బిజెపి అంతం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర 21వ తేదీన అమీర్‌పేట నుంచి ప్రారంభమై 29వ తేదీన వరంగల్‌లో ముగుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా అత్యధికంగా ఉందని, అన్ని రంగాలలో ఎంతో వెనుకబడి దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్‌కు వర్గీకరణ కోసం మాదిగలు తెలుగు రాష్ట్రాలలో ఉద్యమిస్తున్నారని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను నిలువునా మోసం చేసిందని, ఎస్సీలకు రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతామని ప్రకటించి అన్యాయం చేసిందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం బిజెపి ఆరాటపడుతున్నదే తప్పా కోట్లాది మంది మాదిగల గురించి పట్టించుకోవడం లేదని వారు నిశితంగా విమర్శించారు. మాదిలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ ఎన్నికలకు ముందే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని 17 లోకసభ స్థానాల్లో పోటిచేసి బిజెపికి డిపాజిట్లు దక్కకుండా చేస్తామని గజ్జల కాంతం, పిడమర్తి రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాదన్న, ముత్యాపాక నర్సింగ్‌రావు, బోదల బాబురావు, చంద్రశేఖర్, మల్లేష్, దేవరకొండ నరేష్, డా.సంజీవ్‌నాయక్, శైలేందర్‌సింగ్, మహేష్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సంఘ్ నేతలను కలిసిన కాంగ్రెస్ నేత వేణుగోపాల స్వామి

ఎస్.సి. ఆర్.ఎంప్లాయిస్ సంఘ్ కాంగ్రెస్‌కు మద్ధతు : భరణి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు పోటీ చేసిన వారికి సంపూర్ణ మద్ధతు తెలుపుతామని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎం.భరణి భానుప్రసాద్ తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కోసం ఆశిస్తున్న వేణుగోపాల స్వామి మంగళవారం సికింద్రా బాద్‌లోని ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశిస్తున్నానని, తమకు మద్ధతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. తమకు మద్ధతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నేతలు ప్రభురాజు, ప్రసాద్, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షాట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: షాట్‌సర్క్యూట్‌తో ఓ కారు దగ్ధమైన సంఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాప్ వద్ద ఓ కారులో ఇంజన్ భాగం నుంచి అకస్మాత్తుగా మంటలంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బయటికి వచ్చిన కొద్ది క్షణంలోనే కారు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఎగసి పడుతున్న మంటలను ఆర్పివేశారు.

ఎమ్మెల్యే గాంధీ వెంటనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు క్షమాపణలు చెప్పాలి

వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మంగళవారం వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్‌లోకి చేరి నేడు బిఆర్ఎస్ నుండి ఏ పార్టీలోకి వెళ్దామా అని దిక్కులు చూస్తున్నటువంటి మీరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇంకొక్కసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ కార్యకర్తలను గానీ మీ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వెంటనే గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ క్షమాపణలు చెప్పాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

రక్త దానం చేయటానికి యువత ముందుకు రావాలి

రక్త దాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నాయకులు మెఘారాణి అగర్వాల్, ఉమేష్ అగర్వాల్

చార్మినార్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : యువత రక్త దానం చేయటానికి ముందుకు రావాలని చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కంటేస్ట్ ఎమ్మెల్యే, సీనియర్ బిజెపి నాయకురాలు మెఘారాణి అగర్వాల్ తెలిపారు.పాతబస్తీ ఘాన్సీ బజార్‌లోని పి.సత్యనారాయణలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెఘారాణి అగర్వాల్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల మరో ప్రాణాన్ని రక్షించిన వారమవుతామని తెలిపారు.తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీకి బ్లడ్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్.భగవంత్ రావు,పవన్ మిశ్ర,నరేష్ అవస్థి,ఉమేష్ సింగానియా, తరుణ్ అగర్వాల్,వేణు పాల్గొన్నారు.

నేషనల్ కరాటేలో మెడల్ సాధించిన కుశాల్‌చారి

ముషీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో మన హైదరాబాద్‌కు చెందిన కూరెల్లి కుశాల్ చారి మెడల్ సాధించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో పాల్గొన్న కుశాల్‌చారి స్పెరింగ్ పోటీలలో మెడల్ సాధించాడు.

సిఖ్ సమాజ్‌లకు ఎల్లప్పుడు అండగా ఉంటా

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన అమీర్‌పేట్ గురుద్వార్ నూతన కార్యవర్గం

కంటోన్మెంట్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సిఖ్ సమాజ్‌లకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అమీర్‌పేట్‌లోని గురుద్వార్ కమిటీకి ఎన్నికలు జరిగాయి. నూతన కార్యవర్గం మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. అధ్యక్షులుగా దర్శన్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌లు ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి సిఖ్ సోదరులకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సిఖ్ వాడల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, సిఖ్ సమాజ్ ప్రతినిధులు టిల్లూ, సుమిత్ సింగ్, అజ్జు, లాహోర్ సింగ్ పాల్గొన్నారు.

కొమరంభీం కాలనీ ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలి

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ

మహా ధర్నా చేస్తున్న కొమరంభీం కాలనీ ఆదివాసీయులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: ఆదివాసీలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కొమరంభీం కాలనీలోని ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు విజ్ఞప్తిచేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తుడుందెబ్బ పిలుపు పేరుతో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి సమితి అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ పాలక ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యలు పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా కొమరంభీం కాలనీలో ఆదివాసీలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఇంటి స్థలాలకు ఇప్పటి వరకు పట్టాలు మంజూరు చేయలేదని అన్నారు. గొడం గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నా కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కొడప్ప నగేష్, సాగబోయిన పాపారావు, హెదుర్ జలపతి, సొయం జంగు, గొడం రేణుక, పెందుర్ పుష్పనిరాణి, సోయం లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ ఇండియా

చిత్తారమ్మ దేవాలయాన్ని ధర్మాదాయ
దేవాదాయ శాఖలో కలిపి అభివృద్ధి చేయాలి

కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రామ్‌చందర్

జీడిమెట్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : గాజులరామారం గ్రామంలో ఉన్నటువంటి చిత్తారమ్మ దేవాలయాన్ని ధర్మాదాయ దేవాదాయ శాఖలో కలిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చిత్తారమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంగళవారం రామ్ చందర్ ధర్మాదాయ దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారాం మున్సిపల్ సర్కిల్ గాజులరామారం గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి చిత్తారమ్మ దేవాలయం ఉందని, లక్షలాది మంది భక్తులు పెరిగి, ఆదాయం పెరిగిన తర్వాత స్థానికంగా నివసించే అంతయ్యగౌడ్ అనే వ్యక్తి ఆలయ కమిటీ వేసి అప్పటి నుండి ఇప్పటివరకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని, కమిటీలు మారినా చైర్మన్ మాత్రం మారడంలేదని అన్నారు. వందల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్న చిత్తారమ్మ టెంపుల్‌ను ధర్మాదాయ దేవాదాయ శాఖలో కలవనీయకుండా కమిటీల పేర్లతో ఆదాయాన్ని దోచుకుంటున్న అంతయ్యగౌడ్, ట్రస్ట్ సభ్యులు, పూజారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోడ రామ్ చందర్ కమీషనర్‌ను కోరారు.

నిరాశ్రయుడికి అంత్యక్రియలు

స్వర్గధామ్‌లో అంత్యక్రియలు, ఇంద్రకుమార్ గంగూలే (ఫైల్‌ఫొటో)

అల్వాల్, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త: అల్వాల్ పట్టణ పౌరులకు అతను రెండు దశాబ్దాలకు పైనుంచి పరిచయస్తుడు. ఎక్కడి నుంచి వాచ్చడో తెలియదు కాని స్థానికులు అతనిని మున్నా పులిగా ప్రేమగా పిలిచే వారు. కాగా అతని అసలు పేరు ఇంద్ర కుమార్ గంగూలే(50)గా లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. రోడ్లు, చెట్లు, ఆలయాలే అతని నివాసాలు. ఏనాడు బిచ్చ మెత్తడం ఎరుగని అతను ఎంఇఎస్ రూపాయలు దానంగా సరఫరా చేసే వాడని కొందరు సంచరించే ఇతను అల్వాల్‌లో ఓ ప్రత్యేక వ్యక్తిగా కొనసాగాడు. కరోనా కాలంలో జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత భవనాన్ని తన నివాసంగా ఏర్పాటు చేసుకున్నాడు. ప్రజలు ఇచ్చే ఆహారాన్ని సేవించి కాలం వెళ్ళ దీశాడు. మున్నా పులి ఇక లేడు అని తెలుసుకున్న ప్రజలు అంతియ చూపు కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంత్య క్రియలను హిందు సాంప్రదాయ పద్ధతిలో అల్వాల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు సురేందర్ రెడ్డి, బాల సూదన్, అంజయ్య, తేజేందర్ కౌర్, సంజయ్ పండిత్, భరత్ శర్మలు స్వర్గధామ్‌లో నిర్వహించారు.

కాలనీలోని వైష్ణవి ఆలయానికి వేలాది అందించడం విశేషం. గతంలో మంచినీరు పేర్కొంటున్నారు. నుదిట వీర తిలకాన్ని పెట్టుకుని

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ ఖాయం

కాంగ్రెస్‌నేత సిఏ వేణుగోపాల్ స్వామి

హైదరాబాద్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయభావుటా ఎగురవేస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌నేత ,సిఏ వేణుగోపాల్ స్వామి అన్నారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి తనకి సికింద్రాబాద్ పార్లమెంట్‌నుంచి కాంగ్రెస్ టికెట్ వచ్చేలా సహకరించాలని మద్దతు కోరారు. అనంతరం వేణుగోపాల స్వామి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రేస్ తిరుగులేని శక్తిగా మారబోతుందన్నారు. ఈపార్లమెంట్ ఎన్నికలు వచ్చేలోపే ప్రతిపక్ష పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని తెలిపారు. ఈసందర్భంగా తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన పలు సేవా కార్యక్రమూలు ,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవరనగంలో తాను ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ గురించి, డివిజన్ ,బూత్ లెవల్‌లో తాము చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన కోదండరాంకు వివరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి: పెన్షనర్ల జెఏసి

మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు త్వరితగతి న పరిష్కరించాలని పెన్షనర్ల జెఏసి చైర్మన్ కె.లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ టి.సుభాకర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు నగరంలో జరిగిన పెన్షనర్ల విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ పెన్షనర్ల వేతన సవరణ గురించి విశ్రాంత ఎఏఎస్ అధికారి శివశంకర్ ఆద్వర్యంలో ఏర్పాటైన నూతన పే రివిజన్ కమీషన్ సంభంధిత వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించడం ప్రారంభించడం పట్ల జేఏసీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. పిఆర్‌సికి సమర్పించాల్సిన నివేదిక విషయంలో సమూలంగా చర్చ జరిపి పెన్షనర్లు ఎదుర్కోంటున్న పిఆర్‌సి పరిధిలో ఉన్న సమస్యలను పే కమీషన్‌కు నివేదించాలని సమావేశంలో తీర్మానించినట్లు వారు చెప్పారు. గత ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో ధారుణంగా విఫలమైందని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర బాబు, దామోదర రాజనర్సింహ్మా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ద తీసుకొవాలని వారు కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నగదు రహిత చికిత్స పై చర్యలు తీసుకుంటామని, తమకు రావలసిన మూడు డిఆర్‌లను, మూడు డీఏలను విడుధల చేస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఈ సమస్యను కూడా తీర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మెథడిస్ట్ చర్చిపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా
నిజాం కళాశాల విద్యార్థులు నిరసన ప్రదర్శన

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: హైదరాబాద్ సమీపంలోని జన్వాడ మెథడిస్ట్ చర్చిపై బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని ఆరోపిస్తూ, ఈ దాడులను ఖండిస్తూ నిజాం కళాశాలలోని ఆనేక విద్యార్థులు మంగళవారం కళాశాల ప్రాంగణం లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు జాన్‌ప్రేమ్ మాట్లాడుతూ కొంత మంది గుండాలు మెథడిస్ట్ చర్చిపై దాడులు చేసి లౌకికవాదానికి మచ్చతెచ్చారని ఆరోపించారు. తెలంగాణలోని విశ్వ విద్యాలయాలకు చెందిన విద్యార్థులు లౌకికవాదం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు రాజ్యాంగం గురించి తెలియజేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ, అభిమన్యు, నాగరాజు, ఉమేష్, భీమ్‌సేన్, నిఖిల్‌సాయి, ప్రవీణ్, సుశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. కాగా తొలుత విద్యార్థులు కళాశాల బయట బషీర్‌బాగ్‌లో నిరసన ర్యాలీ తీయాలని నిర్ణయించుకున్నారు. అయితే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కళాశాల ప్రాంగణలోనే ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ పున:ప్రతిష్ఠ

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మేయర్

నిజాం పేట్, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త : రాజీవ్ గృహకల్ప పరిధిలో శివాలయం వద్ద ఆంజనేయ స్వామి విగ్రహ పున:ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31, 33వ డివిజన్ అధ్య క్షులు బిక్షపతి, ముత్యాలు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అనుబంధ కమిటీ నాయకులు దశరథ్, కుమార్ రెడ్డి, స్థానిక నాయ కులు శ్రీనివాస్, నాయక్, మహిళా నాయ కులు స్వర్ణకుమారి, సరస్వతి, స్వరూప పాల్గొన్నారు.

పాపిరెడ్డినగర్ వీరాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం

వీరాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ కాలనీలో గల శ్రీ వీరాంజనేయ శివాలయ దేవస్థానము 17వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ చంద్రారెడ్డి, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ధర్మారావు, భగవంతురెడ్డి, నర్సిములు, రామకృష్ణరెడ్డి, తడకల రాజిరెడ్డి, కాశినాథ్ యాదవ్, ఎల్లం నాయుడు, కన్నారపు, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాశివుడికి ఘనంగా నృత్యనీరాజనం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజాపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శివకాశి విశ్వవిశ్వేశ్వర విశాలాక్షి దేవాలయంలో మార్చి 8 శుక్రవారం అంగరంగ వైభవంగా ఆ పరమశివుడుకి నృత్యనీరాజనం పేరిట నృత్యం, గానం, సాధన ప్రదర్శనలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ ఫణీంద్ర కుమార్ మీడియాకు తెలిపారు. ఈ నృత్య నీరాజనంలో పాల్గొనే కళాకారులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పాటు రు.1116 నగదు బహుమతిని అందజేయనున్నట్లు, మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక దర్శనంతోపాటు శివాభిషేకంలో పాల్గొనే మహద్భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తిగల కళాకారులు ముందుగా తమతమ పేర్లను వెంటనే సంస్థలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

వార్షిక బడ్జెట్ పై చర్చించిన కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ 2024.. 25 ఆర్థిక సంవత్సరానికి సంభందించిన మంగళవారం ప్రవేశపెట్టన వార్షిక బడ్జెట్ సమావేశంలో మల్లాపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యల గురించి కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడారు. తమ డివిజన్‌కు నిధులు ఎటాయించేలా చూడాలని ఆయన కోరారు.

ఏకం సనాతన్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటి చేస్తుంది

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: భారతదేశం మొత్తం మీద సనాతన్ హిందువుల కోసం పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ ఏకం సనాతన్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నరేంద్రకుమార్ చతుర్వేది చెప్పారు. తమ పార్టీని జాతీయ స్థాయిలో విస్తరింపజేయాలని జాతీయ అధ్యక్షుడు అంకుర్‌శర్మ తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందువులు తమ మతపరమైన హక్కులను కాపాడుకోవాలంటే లౌకిక రాజకీయ పార్టీలను విడిచిపెట్టి స్వచ్ఛమైన సనాతన దళ్‌లో భాగస్వామ్యమై వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటి చేయాలని, సనాతన ధర్మం కోసం పాటుపడే వారందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

అనుమతి లేని లేఔట్‌లో నిర్మాణాలు తొలగించాం : కమిషనర్

బండ్లగూడలోని సికిందర్‌గూడలో అనుమతి లేకుండా వేలుస్తున్న లేఔట్‌లో డ్రైనేజీలు, ప్రహరీగోడలను తొలగిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సికిందర్‌గూడ సర్వే నెంబర్లు 14,15,16.లలో అనుమతి లేకుండా వెలిసిన లేఔట్‌లోని కొన్ని నిర్మాణాలను మంగళవారం ఉదయం కమీషనర్ శరత్‌చంద్ర జేసీబీతో కూల్చి వేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలో ఎవరు ఏ నిర్మాణం చేపట్టినా కార్పోరేషన్ అనుమతి పొందిన తరువాతనే నిర్మాణాలు చేయాలని, నిబంధనలను పాటించకుండా నిర్మాణాలు చేపట్టడం వల్లనే కూల్చివేతలు జరిపామని వివరించారు. అక్రమ నిర్మాణాలు ఎవరు చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు కొంత మంది స్థానికులు కూడా మాకు ఫిర్యాదులు చేశారని తెలిపారు. తాము ఇత అంశాల జోలికి వెళ్లడం లేదని, కేవలం మా కార్పోరేషన్‌లో ఎలాంటి అనుమతులు పొందని కారణంగానే కూల్చి వేతలు జరిపామాని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు. బిల్డర్లు కూడా అనుమతి పొందిన వరకే నిర్మాణాలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. అనుమతికంటే అదనంగా నిర్మాణాలు చేపడితే కూల్చి వేయడంతో పాటు, సదరు నిర్మాణందారులపై క్రిమినల్ కేసులు కూడా పెడ్తామని కమీషనర్ స్పష్టం చేశారు.

మిస్టరీ వీడిన సుభాష్‌నగర్ హత్య

మధ్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షనే కారణం

జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ ఎసిపి హనుమంతరావు,.చిత్రంలో జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ హరీష్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మధ్యంమత్తులో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షన ఒక కార్మికుడి హత్యచేసి పారిపోయిన ఇద్దరు నిందితులను జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల తొమ్మిదవతేదిన యాసిన్‌ఖాన్ హత్యకు గురయ్యాడు. వివిధ కోణాల్లో విచారణ ప్రారంభించిన జీడిమెట్ల పోలీసులకు వీరిది కలకత్తా అనితేలింది. దీనితో పోలీసులు వివిధ కోణాల్లో విచారణ ప్రారంభించారు. పచ్చిమబెంగాల్‌కు చెందిన యాసిన్‌ఖాన్, రవూఫ్, ఫేగ్‌ఖాన్ స్నేహితులు. సుభాష్‌నగర్ కూరగాయల మార్కెట్‌సమీపంలో అద్దెఇంట్లో నివసిస్తూ రోజువారీకూలీగా పనిచేసే యాసిన్‌ఖాన్ నాలుగు నెలలక్రితం తనబార్య పిల్లలతో ఘర్షన జరగడంతో బార్య పాతబస్తీలో వున్న తమ పుట్టింటింకి వెళ్లిపోయింది. దీనితో ఒంటరిగా మారిన యాసిన్‌ఖాన్ మధ్యానికి బానిసయ్యాడు. ఇదేకాలనీలో చుట్టుపక్కల అద్దెగదుల్లో వుండే ఫేగ్‌ఖాన్, రవూఫ్‌లతో ఇతనడికి పరిచయం ఏర్పడింది. దీనితో బాగంగా వారు ఈనెల తొమ్మిదవతేదిన వీరు మధ్యం కొనుగోలు చేసి సుభాష్‌నగర్‌లోని డ్రమ్ములగోడౌన్‌లో మధ్యం సేవించారు. వీరిమద్య మాటలమధ్య ఫేగ్‌ఖాన్ డ్రమ్ములు కోసేకత్తిని చూపించి నిన్ను చంపేస్తానని బెరిదించాడు. దీనితో ఆగ్రహానికి గురైన ఫేగ్‌ఖాన్ యాసిన్‌ఖాన్ చేతిలోగల డ్రమ్ములుకోసే కత్తిని లాక్కొని విచక్షణారహితంగా కత్తులతో గాయపరిచాడు. ఫేగ్‌ఖాన్ దాడిచేయడంలో తీవ్రగాయాలకు గురైన యాసిన్‌ఖాన్ అక్కడికి అక్కడే మృతిచెందాడు.

ఎర్రగడ్డ ఆనంద్ నగర్ కాలనీ సర్వసభ్య సమావేశం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సంక్షేమ సంఘం ఎన్నికలను సజావుగా జరుపుకునేందుకు కాలనీ వాసులందరూ సహకరించాలంటూ ఎర్రగడ్డ ఆనంద్ నగర్ కాలనీ వాసులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆనంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం పదవీ కాలం ముగిసిందని నూతన కమిటీని ఎన్నుకునేందుకు స్థానిక పెద్దలు సమావేశం ఏర్పాటు చేసుకుని తొందరలో కాలనీలో ఎన్నికలు నిర్వహించే తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ధృష్టి మరల్చి పట్టుచీరలతో మహిళల ఉడాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: సేల్‌మెన్ ధృష్టి మరల్చి ఖరీదైన పట్టుచీరలతో ఉడాయించిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే బంజారాహిల్స్‌రోడ్‌నెంబర్ 10లోని ముగ్దా షోరూమ్‌లోకి ఈనెల 18న సాయంత్రం కొంతమంది గుర్తుతెలియని మహిళలు షాపింగ్ కోసం వచ్చారు. పెళ్ళి కూతురు కోసం చీరలు కావాలని కాసేపు వెతికి ఒక చీరను సెలక్ట్ చేశారు. బిల్‌కౌంటర్ వద్దకు ఒకరు వెళ్లి తమకు 15శాతం డిస్కౌంట్ ఇవ్వాలని అడిగారు. అయితే 10శాతం మాత్రమే డిస్కౌంట్ ఇవ్వగలమని సేల్స్‌మెన్ చెప్పడంతో తమకు చీర అక్కర్లేదని వచ్చిన వారంతా బయటకు వెళ్లిపోయారు. దాంతో చీరను వెనక్కి తీసుకువచ్చిన సేల్స్‌మెన్ టేబుల్ మీదచూడగా ఖరీదైన పట్టుచీరలు కనిపించలేదు. దీంతో షాపులోని సిసిటీవి పుటేజీని పరిశీలించగా వచ్చినవారిలో ఒక మహిళా మూడు చీరలు తీసుకుని షాపులో నుంచి ఉడాయిస్తున్న దృశ్యం కినిపంచింది. ఈమేరకు ఖరీదైన పట్టుచీరలు తస్కరించిన మురాపై చర్యలు తీసుకోవాలంటూ స్టోర్ మేనేజర్ సత్యచంద్ర మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పార్ట్‌టైం జాబ్ పేరుతో మహిళను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: పార్ట్‌టైం జాబ్‌కోసం చూస్తున్న మహిళను సైబర్ మేసగాళ్లు బురిడీ కొట్టింది డబ్బులు కాజేసి ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ..బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 14లోని శ్రీ వెంకటేశ్వర నగర్‌లో నివాసం ఉంటున్న బి.నాగమల్లేశ్వరి అనే మహిళకు ఇటీవల ఇంట్లో ఉండే పార్ట్‌టైం ద్వారా డబ్బులు సంపాదించవచ్చంటూ వాట్సాప్ ద్వారా ఓమెసేజ్ వచ్చింది. దానిలో లింక్ ఓపెన్ చేయగా టెలిగ్రామ్ ఛానెల్ ద్వారా రూ.500 నుంచి 2000 దాకా సంపాదించవచ్చని, ఇచ్చిన టాస్క్‌లను పూర్తి చేయాలంని సూచించారు. చెప్పిన ప్రకారం రూ.500 చెల్లించి టాస్క్‌లను పూర్తి చేయడంతో ముందుగా రూ.1950 పంపించారు. నాలుగైదు సార్లు ఇదే విధంగా డబ్బులు రావడంతో పలుదఫాలుగా రూ.76,178 వారు సూచించిన అకౌంట్‌కు పంపించారు. చెప్పిన టాస్క్‌లు పూర్తిచేసినా లాభం రాకపోవడంతో పాటు ఎఆదాయపు పన్నుకింద మరోరూ.10వేలు పంపించాలని కోరడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా తాను సైబర్ మేసగాళ్ల చేతిలో మోసపోయినట్లు తేలింది. దీంతో మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భారతీయ సంస్కృతిక సంప్రదాయాలు విశిష్టమైనవి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: భారతీయ సంస్కృతిక సంప్రదాయాలు విశిష్టమైనవని చేనేతవర్గాల శివరామ దీక్షితాచల పీఠాధిపతి, ఓంకార్‌సత్సంగ్ అధినేత డాక్టర్ చిక్కాదేవదాస్ అన్నారు. మంగళవారం స్వదేశీ పర్యటనలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగలో అష్టాదశ శక్తిపీటాలలో 14వ శక్తిపీఠం మాధవేశ్వర ఆలయం ఎంతో పవిత్రమైందని అన్నారు. ఈ ఆలయంలో విగ్రహం ఉండదని, అష్టాదశ శక్తిపీఠాలలో విగ్రహారాధన లేని ఒకే ఒక శక్తిపీఠం ఇది అన్నారు. నాలుదు దిక్కుల సమానంగా నిర్మించిన పీటమాత్రం ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ద్విచక్రవాహనంపై రోడ్డుమీద వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి కిందపడడంతో తలకు బలమైన గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా తుప్రాన్ ప్రాంతానికి చెందిన అరకల వంశీ (25) ఈనెల 18న కొంపల్లి నుండి తుప్రాన్‌కు తన ద్విచక్రవాహనంపై రాత్రి వేళలో వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలోని కొంపల్లి బ్రిడ్జీ దాటిన తరువాత జీవికె మాల్ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ క్రమంలో తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు.

మేడారం వెళ్తున్నారా..

మొదటి పేజీ తరువాయి..

ప్రయాణంలో భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వెళ్తే అక్కడ మూడు నదులు కలిసే త్రివేణి సంగమాన్ని చూడొచ్చు. ఇక్కడ గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి నది కలవడం వల్ల ఇక్కడ త్రివేణి సంగమం ఏర్పడింది. ఇక కాళేశ్వరంలో కాళేశ్వర ముక్తీ శ్వర స్వామి ఆలయం ఉంటుంది. శివుడే ముక్తీశ్వరస్వామి రూపంలో పూజలందుకుంటాడు. ఒకే పానపట్టంపై రెండు లింగాలు ఉండటం ఇక్కడి ప్రత్యేకత. కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయం నుంచి సుమారు 14 కి.మీ దూరంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన అన్నారం బ్యారేజీ కూడా ఉంది. అక్కడి నుంచి 2కి.మీ దూరంలోనే కన్నెప ల్లి పంపుహౌజ్ కూడా ఉంది.గత ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ఈ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన విషయం తెలిసిందే. రెండేళ్ల కిందట వచ్చిన వరదలకు ప్రాజెక్టు దెబ్బతినగా..తరచూ ఇక్కడ నిర్మాణ లోపాలు బయటపడుతున్నాయి.

కన్నబిడ్డపై అత్యాచానికి పాల్పడ్డా తండ్రికి 25 సంవత్సరాల శిక్ష

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మానవ మృగంలా వ్యవహరించిన కన్న తండ్రి కూతురిపై అతా ్యచారానికి పాల్పడిన వ్యక్తికి నాంపల్లి కోర్టు 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమాన విధించింది. బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న రామవత్ రమేశ్ అనే వ్యక్తి 2022 మార్చి 16వ తేదీన రాత్రి కన్న కూ తురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయాన్ని గమనించిన అతని భార్య రజిత బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏసీపీ నరేశ్ రెడ్డి,ఇన్‌స్పెక్టర్ రవికు ఉమార్‌ల దర్యాప్తులో దొరికిన ఆధారాలతో నాంపల్లిలోని 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ న్యాయ స్థానం జెడ్జ్ టీ.అనితా అ కామాందుడికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5వ వేల జరిమాన విధించినట్లు తీర్పు ఇచ్చింది.

స్నేహ బంధం వెలకట్టలేనిది

వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థినీలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : జీవితంలో స్నేహ బంధం వెలకట్టలేనిదని ప్రఖ్యాత మూవీ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ అన్నారు. మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మంగళవారం ద్వితీయ సంవత్సర విద్యార్థినీలకు ప్రథమ సంవత్సర విద్యార్థినీలు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అనూప్ రూబెన్స్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కాళాశాల నుంచి ప్రతి ఏడు రాష్ట్ర స్థాయి లో 10 ర్యాంకులు రావడంతో పాటు ఎంతో మంది విద్యార్థినీలు విదేశాలలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడడం సంతోషకరమమన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ డా. విజయరాణి, కరస్పాండెంట్ దయా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ గొలమారి పుష్పలీల, అధ్యాపక బృధం, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుడు అడ్రస్సులతో మోసం చేస్తున్న ముఠా అరెస్టు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్

బంజారా భవనం స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడ కూల్చివేత

బంజారా భవన్ స్థలంలో ప్రహరీగోడను కూల్చివేస్తున్న దృశ్యం

రోడ్డుపై బైఠాయించి బంజారాల నిరసనలు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్‌నగర్ రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 119లో బంజారా భవనంకోసం గిరిజనులకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కేటాయించిన స్థలంలో నిర్మించిన ప్రహరీగోడను మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. బంజారాలకోసం సబితా ఇంద్రారెడ్డి అప్పట్లో 500 గజాలస్థలాన్ని కేటాయించాడంతో స్థలం చుట్టూ ఇటీవల ప్రహరీగోడను కూడా నిర్మించారు. ఈ స్థలంలోనే గత ఆదివారం బంజారా ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కూడా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం బాలాపూర్ మండల ఆర్ఐ సిబ్బందితో కలిసి ఈ స్థలంలో నిర్మించిన ప్రహరీగోడను జెసిబితో కూల్చివేయించారు.

రాజకీయ కక్షతో కూల్చివేతలు : బంజారా నేతల ఆరోపణ

బంజారా భవనం కేటాయించిన స్థలంలో నిర్మించుకున్న ప్రహరీగోడను కూల్చి వేయడంపై బంజారా నాయకులు నిరసన వ్యక్తం చేసి ధర్నాకు దిగారు. మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హామునాయక్, కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, కో-ఆప్షన్ సభ్యుడు జఠావత్ రవినాయక్ లతో పాటు పలువురు బంజారాలతో కలిసి లెనిన్‌నగర్-బడంగ్‌పేట ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. వీరికి బిజెపికి చెందిన రవినాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ధర్నాతో ట్రాఫిక్ స్థంభించడంతో మీర్‌పేట్ ఇన్స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ సిబ్బందితో కలిసి ఆందోళనను విరమింపజేయడానికి ప్రయత్నించారు. చివరకు నిరసనకారులను అరెస్టుచేసి పిఎస్‌కు తరలించారు. రాజకీయ కక్షతో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కెఎల్ఆర్ కూల్చివేయించారని వారు ఆరోపించారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో శానిటేషన్ సమస్యను మెరుగుపర్చాలి : మేకల సునీత

కౌన్సిల్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీతరాముయాదవ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సిబ్బందిని పెంచి శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కౌన్సిల్ సమావేశంలో పేర్కొన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్‌తో పాటు సర్కిల్‌లో ఉన్న ఆరు డివిజన్లలో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సిబ్బందిని పెంచి శానిటేషన్ సమస్యను మెరుగుపరచాలని మేయర్ గద్వాల విజయలక్ష్మిని కోరారు.

బీఆర్ఎస్ నాయకుడు హన్మంత్‌రెడ్డి మృతి

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ రెడ్డి అండ్ రెడ్డి డ్రైవింగ్ స్కూల్ యజమాని హన్మంత్‌రెడ్డి (56) మంగళవారం రాత్రి తార్నాకలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందాడు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోబన్‌రెడ్డి,బీజేపీ నాయకులు బండచంద్రారెడ్డి, వీరన్నతో పాటు పలువురు నాయకులు, ప్రముఖులు హన్మంత్‌రెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు

లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవిలతతో ఊఆలయ ఫౌండర్ అమరేశ్వర్

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సైదాబాద్ జీవనజ్యోతి సంఘంలోని శ్రీ జయదుర్గాదేవి ఆలయంలో శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారంతో ఉత్సవాలు ముగిసాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని ఆలయ ఫౌండర్ కొరుడు అమరేశ్వర్ తెలిపారు. కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, లతామా ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్ల మాధవిలతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

500 కోట్ల విలువ గల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించండి : తాడూరి గగన్‌కుమార్

కుషాయిగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : జమ్మిగడ్డ 199 సర్వేనెంబర్ లో గల సుమారు 500 కోట్ల విలువ గల ప్రబుత్వ స్థలాన్ని పరిరక్షించాలని జమ్మిగడ్డ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ కన్వీనర్ తాడూరి గగన్‌కుమార్ కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డ 199 సర్వే నెంబర్‌లో గల తొమ్మిది ఎకరాల 22 గుంటల ప్రబుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్, జోనల్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు ఆయన వినతి పత్రం సమర్పించారు. గతంలో 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని అప్పటి హోంమంత్రి దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్టేడియం నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. అట్టి స్థలం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం 9ఎకరాల 22గంటలకు కుదించబడిందన్నారు. ఇప్పుడున్న ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఫెన్సింగ్ వేయడానికి టెండర్ సైతం వచ్చినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంకా నిర్లక్ష్యం చేస్తే ఉన్న స్థలం కూడా అన్యాక్రాంతమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆ స్థలాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

మలక్‌పేట కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రాజు

రాజుకు నియామకపు ఉత్తర్వులను అందజేస్తున్న మిద్దెల

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్‌అధ్యక్షుడిగా ఆకుల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మహ్మద్ మూసా ఖాసీం జారీ చేసిన నియామకపు పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆకుల రాజు అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వారికి చైతన్యపరిచి పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీని మరింత పటిష్టపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబిసి సెల్ వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయాన్ని నిర్మించిన సామల ధన్యుడు : తీగల కృష్ణారెడ్డి

అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : బాలాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఆర్‌సిఐరోడ్డులో భవ్యమైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించిన హనుమాన్ భక్తుడైన సరూర్‌నగర్ మండల ప్రజాపరిషత్ పూర్వ అధ్యక్షుడు, బాలాపూర్ మాజీ పోలీస్‌పటేల్ సామల రంగారెడ్డి ధన్యుడని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపన జరిగిన అభయాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామల ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి ఆలయ జ్ఞాపికను అందజేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ భక్తుడైన సామల తన స్వంత భూమిలో ప్రజల కోసం అభయాంజనేయ స్వామి ఆలయాన్ని కృష్ణ శిలలతో నిర్మించడం చారిత్రాత్మకమవుతుందని అన్నారు.

భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : తమ సొసైటీకి చెందిన స్థలంలో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిల్లి నర్సింగరావు సొసైటీ సభ్యులు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్. మంగ, గణేష్‌లు మాట్లాడుతూ 2010 మార్చిలో మౌలాలిలోని యూసుప్‌బేగంకు చెందిన స్థలాన్ని తాము చట్టపరంగా 8 ఎకరాల 28 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఆ స్థలాన్ని ఇచ్చామన్నారు. 42 గజాల చొప్పున 316 మందికి సొసైటీ తరపున నోటరీలు ఇచ్చామని, కాగా ఈ స్థలంపై కోర్టు జడ్జిమెంట్‌ఉన్నా కొందరు నకిలీ డాక్యుమెంట్లు, తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఈ స్థలంపై పలు కేసులు నమోదయ్యాయని అన్ని కేసుల్లోనూ తమకు అనుకూలంగా తీర్పు ఉన్నప్పటికి రాత్రికి రాత్రి కొందరు తమ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

సంతాపూర్‌లో డికె అరుణమ్మ ఛాంపియన్ షిప్ ట్రోఫి

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కేశంపేట మండలం బిజెపి యువసేన ఆధ్వర్యంలో సంతాపూర్‌లో డికెఅరుణమ్మ ఛాంపియన్‌షిప్‌ట్రోఫి (మహబూబ్ నగర్ పార్లమెంటు మండల లెవల్ క్రికెట్ టోర్నమెంటు) నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి తెలిపారు. టోర్నమెంటులో పాల్గొనడానికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, ఏ ఊరి ఆటగాళ్లు ఆ ఊరి టీంలోనే ఆడాల్సి ఉంటుందని, ఒక గ్రామం నుంచి ఒక టీంను మాత్రమే అనుమతించడం జరుగుతుందని, నిబంధనలు పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి టోర్నమెంటు ప్రారంభమవుతుందని రవీందర్‌రెడ్డి తెలిపారు.

స్కూల్ భవనం కోసం నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని ఆపాలని వినతి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ ఫేజ్-1లో స్కూల్ కోసం కడుతున్న అక్రమ భవన నిర్మాణ పనులను నిలిపివేయాలని స్థానిక 10వ డివిజన్ కార్పొరేటర్, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ముద్దా పవన్‌కుమార్ కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన కమీషనర్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఇరుకు రోడ్డులో స్కూల్ భవన నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అంతే కాకుండా ఈ రోడ్డులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మల్లాపూర్ థీమ్ పార్కు త్వరలో ప్రజలకు అందుబాటులోకి... కార్పొరేటర్ పన్నాల

పార్కును పరశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మల్లాపూర్ థీమ్ పార్కు అభివృద్ధి పనులను పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్‌లో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్న థీమ్ పార్కు పనులను మంగళవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు అశ్విని, స్థానిక నాయకులు పైళ్ల ప్రవీణ్, ఎస్‌వీ శ్రీనివాస్, బుసాని రఘు, శీలం ప్రవీణ్ తధితరులు పాల్గొన్నారు.

నేడు ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన : ప్రిన్సిపల్ సుధాకర్

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : చాదర్‌ఘాట్‌లోని ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ నాచం సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతకోసం ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చార్మినార్‌మండల ఉప విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూబాబు, ఎమ్మెల్సీలు రియాజ్, బొగ్గారపు దయానంద్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ రెడ్డి, కార్పొరేటర్ అలంధర్ తదితరులు విచ్చేస్తారని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులకోసం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ సేవలో జస్టిస్ ప్రియదర్శిని

జస్టిస్ ప్రియదర్శినికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తెలంగాణహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని మంగళవారం కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు ఆశీర్వచనం గావించారు. అంతకు ముందు దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసశర్మలు జస్టిస్ ప్రియదర్శినికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

గోఖలేనగర్‌లో బిజెపి డివిజన్ నేతల పర్యటన

సమస్యలు తెలుసుకుంటున్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు వెంకట్రావ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : రామంతాపూర్ న్యూ గోఖలేనగర్‌లో మంగళవారం బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీనేతలు, అధికారులు పర్యటించారు. గోఖలేనగర్‌లో తాగు నీటి సమస్యతోపాటు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, కాలనీలో మంచినీరు సరిగ్గా రావడం లేదని పలువురు కాలనీవాసులు సూచించారు. మంచినీటి సరఫరా మెరుగుపర్చాలని, మహంకాళి అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డువేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని వెంకట్రావ్ తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని బండారు వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు సంజీవ రెడ్డి, విజయ్‌కుమార్, జగన్నాథం, దయానంద్‌శర్మ, బిజెపి నేతలు సంకూరి కుమారస్వామి, దయానందరెడ్డి, వేముల తిరుపతయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా భూపతి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బాలాపూర్ నూతన ఇన్స్పెక్టర్‌గా టి.భూపతి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న వెంకట్‌రెడ్డి బదిలీ కావడంతో భూపతికి బాలాపూర్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన పిఎస్‌లో ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.

పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం

ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్క్ వద్ద ఫౌండేషన్ స్టేట్ యూత్ అధ్యక్షులు శివనేత ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. కామినేని హాస్పిటల్ సౌజన్యంతో జనరల్ డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉచిత శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అనంతరం ఫౌండేషన్ సబ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ శంకర్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, జనప్రియ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు వెంకట్, గాంధీ, రవిచంద్ర, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్ళపై మీర్‌పేట్ కమీషనర్ సమీక్ష

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ కమీషనర్ బి.చంద్రశేఖర్ మంగళవారం ఆస్తి పన్నుల వసూళ్ళపై సమీక్ష నిర్వహించారు. కమీషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆస్తి పన్ను వసూళ్ళపై ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఆయన మంగళవారం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ ఆఫీసర్ అంజన్‌రెడ్డి, బిల్ కలెక్టర్లతో కలిసి పన్నుల వసూళ్ళపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్ళకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. మార్చి 31వ తేదీ లోపు వంద శాతం ఆస్తి పన్నులను వసూలు చేయాలని తెలిపారు. ఈ మేరకు ఆయన బిల్ కలెక్టర్లకు దిశానిర్దేశనం చేశారు.

యాదయ్యకు గులాబీ నేతల నివాళులు

యాదయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్తీక్ రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కొత్తపేట చౌరస్తాలో తెలంగాణ మలిదశ అమరవీరుడు సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా తరంగా ఫౌండేషన్ వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజి కార్పొరేటర్ అనితా దయాకర్‌రెడ్డి యాదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై యాదయ్య విగ్రహానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ యాదయ్య చిన్నవయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథలమధ్య చదువు కొనసాగించి తోటి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి మలిదశ ఉద్యమంలో పోరాటాలు చేసినా చావుతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందని ఉస్మానియా క్యాంపస్ గేటుముందు పెట్రోల్ పోసుకొని జై తెలంగాణ నినాదాలు చేసుకుంటూ అసువులుబాసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బినగర్ ఇన్చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సర్దార్ పుట్టం పురుషోత్తం,ఉద్యమ నేత చండూర్ ఎంపిపి పల్లె రవిగౌడ్, జనసమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లే వినయ్‌కుమార్, యువనేత బొగ్గరాపు శరత్‌గుప్తా, బేర బాలకిషన్, ఆంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ చెరువులను అభివృద్ధి చేయండి

కౌన్సిల్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధితోపాటు, గుర్రపు డెక్క తొలగింపు, డ్రైనేజీ సమస్యలు, వీధిదీపాల ఏర్పాటు, స్మశానవాటికల అభివృద్ధి చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు. నియోజకవర్గంలో హోటల్స్, రెస్టారెంట్‌లను అనుమతులు పరిశీలించాలని, పార్కింగ్ లేని రెస్టారెంట్‌లకు అనుమతి రద్దు చేయాలని ఆయన కోరారు. ఉప్పల్ నల్లచెరువు, పెద్దచెరువు, రామంతాపూర్ చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువుల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దీనిపై మేయర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం : కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: డివిజన్లో చాలా కాలంగా పనులు పెండింగ్‌లో ఉన్నాయని అందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో కొత్తపేట డివిజన్ సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లారు. మూసి పరివాహక ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారని డ్రైనేజీ, మంచినీరు, రోడ్ల వసతులు లేక ఇక్కట్లు పడుతుంటే జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి : కమిషనర్ నర్సింగ్‌రావు

సమావేశంలో ప్రసంగిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్‌రావు

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అసిస్టెంట్‌కమిషనర్ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని స్వామి వివేకానంద పాఠశాలలో సైదాబాద్, హిమాయత్‌నగర్, నాంపల్లిజోన్‌లకు చెందిన ఛీఫ్ సూపరింటెండెంట్, శాఖాధికారులు తదితరులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 18వ తేదీనుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని తెలిపారు. విద్యార్థులను ఉదయం 9.35 గంటలవరకు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చిరంజీవి, టి.రాధాకృష్ణ, విజయలక్ష్మి, నిజాముద్దీన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కమిషనర్లు, నూతన ఇన్స్పెక్టర్‌కు ఆర్యవైశ్య నేతల సన్మానం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లకు కొత్తగావచ్చిన కమీషనర్లు రఘు, చంద్రశేఖర్‌లను అదే విధంగా మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చి విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ కాశీవిశ్వనాథ్‌ను బాలాపూర్ మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో కొత్త కమీషనర్లను, నూతన ఇన్స్పెక్టర్‌ను కలిసిన నాయకులు వారిని శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బాలాపూర్ మండల సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్త, బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొనుపునూరి శ్రీనివాస్‌గుప్త, నాదర్‌గుల్ సంఘం అధ్యక్షుడు వంగాల ఓంకారం గుప్త తదితరులు పాల్